RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 24 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 178 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



- గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.1,115 కోట్లు!
- 77 ప్రాంతాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు
- 8 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా
- బాసర, భద్రాచలం, కాళేశ్వరం ఆలయాలకు ప్రత్యేక నిధులు

హైదరాబాద్

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోంది. పుష్కరాల సందర్భంగా శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,115 కోట్లు కేటాయించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని 77 - మిగతా3లో



నేపాల్ అభివృద్ధికి రూ.24 వేల కోట్ల సాయం

- వరద బాధితుల పునరావాసానికి భారత్ ఆర్థిక చేయూత..
- రైలు, రోడ్డు కనెక్టివిటీపై కీలక ఒప్పందాలు
- ప్రధాని మోదీతో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భేటీ..
- ఎనిమిది అవగాహన ఒప్పందాలపై సంతకాలు

తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

- ఫేసియల్ రికగ్నిషన్‌తో గ్లోబల్ సమ్మిట్‌కు ప్రవేశం!
- ప్రతినిధులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్లు
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సు
- 1,500 మంది సీఈఓలు, ఎండీలు, పెట్టుబడిదారుల రాకకు సన్నాహాలు



హైదరాబాద్:

తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధికి వేదికగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు సులభంగా ప్రవేశం కల్పించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు - మిగతా3లో

బాహుబలి'లా అధికారాన్ని చెలాయించొద్దు!



- న్యాయమూర్తి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- న్యాయాధికార పరిధి తెలుసుకుని వ్యవహరించాలి..
- జాతీయ న్యాయ అకాడమీలో శిక్షణ పొందాలని సూచన
- న్యాయమూర్తి తీరుపై ధర్మాసనం అసహనం

ఆదాయం లేకపోవడమే పేదరికం కాదు

- ఇల్లు, తాగునీరు, వైద్యం వంటి కనీస అవసరాలు అందకపోయినా పేదరికమే
- పదేళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- పేదరికాన్ని కేవలం ఆదాయంతోనే అంచనా వేయలేం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్





యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ బారిన పడితే కుటుంబాల కలలు ఛిద్రమవుతాయి
- వ్యసనాల నుంచి బయటపడి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి..
- గురు నానక్ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పిలుపు
- త్యాగాలకు ప్రతీక సిక్కు సంప్రదాయం

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు

- మామా, అల్లుడు కలిసి తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాశారు!
- కేసీఆర్, హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- 299 టీఎంసీలకు అంగీకరించి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆరోపణ
- పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశామని వెల్లడి



హైదరాబాద్

కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులకు సమాధి కట్టి, మరణశాసనం రాసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ఆధారాలతో తిప్పికొడతామని - మిగతా3లో



రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారు!

- తెలంగాణలో అవినీతి పాలన సాగుతోందంటూ నితిన్ నబీన్ విమర్శలు
- ఎస్ఐఆర్‌పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపణ
- కరీంనగర్‌లో బండి సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ మహా పాదయాత్ర

కరీంనగర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లి దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో ఉందంటూ విదేశాల్లో వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దేశాభివృద్ధి కంటే తన కుటుంబ అభివృద్ధిపైనే రాహుల్‌కు ఆసక్తి ఉందని విమర్శించారు. - మిగతా3లో

డిజిటల్ మోసాల కట్టడికి ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన..

సైబర్ మోసాల కట్టడికి స్టాప్ స్విచ్ ఫీచర్‌ను ప్రతిపాదించిన ఆర్‌బీఐ

ఖాతా నుంచి డబ్బులు బయటకు వెళ్లకుండా తక్షణమే నిలిపివేసే అవకాశం

పెద్ద లావాదేవీల ధ్రువీకరణకు నమ్మకమైన వ్యక్తిని ఎంపిక చేసుకునే వెసులుబాటు

బ్యాంకు వైపు లోపాలు లేదా భద్రతా వైఫల్యాలు ఉంటే బ్యాంకులదే బాధ్యత

ఈ కొత్త మార్గదర్శకాలు 2027 జులై 1 నుంచి పూర్తిస్థాయిలో అమలు



మహాన్ న్యూస్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సిద్దిపేట, దుబ్బాక విద్యార్థుల పతకాల పంట

12 మంది విద్యార్థులు.. 12 పతకాలు

4 స్వర్ణాలు, 4 రజతాలు, 4 కాంస్య పతకాలతో సత్తా

హైదరాబాద్ వేదికగా జరిగిన 12వ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

మహాన్ న్యూస్, సిద్దిపేట(దుబ్బాక),నవంబర్ 23: జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పతకాల పంట పండించారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన 12వ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో 12 మంది విద్యార్థులు పాల్గొని 12 పతకాలు సాధించారు. సుమారు వెయ్యి మంది క్రీడాకారులు పోటీపడిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మన విద్యార్థులు నాలుగు స్వర్ణాలు, నాలుగు రజతాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించి తెలంగాణ కీర్తిని జాతీయ స్థాయిలో చాటారు. పతకాలతో మెరిసిన విద్యార్థులు సిద్దిపేటలోని మాస్టర్ మైండ్ స్కూల్‌కు చెందిన అనన్య, సుప్రతిక్ స్వర్ణ పతకాలు సాధించగా, శ్రీతన్ రజత పతకం కైవసం చేసుకున్నాడు. షేరష్ట, అవనేశ్, బాలయోగేందర్ కాంస్య పతకాలు సాధించారు. శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి విశ్రుద్ స్వర్ణ పతకం సాధించగా, ప్రజ్వలిత్ రజత పతకంతో సత్తా చాటాడు. మెరిడియన్ స్కూల్‌కు చెందిన దివాన్ష్ కాంస్య పతకం సాధించాడు. దుబ్బాకలోని రజనీకాంత్ రెడ్డి స్కూల్ విద్యార్థి శ్రీహర్ష స్వర్ణ పతకం సాధించగా, జోష్నిక రజత పతకం గెలుచుకున్నాడు. దుబ్బాక గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని పల్లవి రజత పతకాన్ని సాధించి ప్రతిభ కనబరిచింది. కరాటేతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పతకాలు సాధించడం సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలకు గర్వకారణమన్నారు. కరాటే శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. విజేతలకు అభినందనలు పతక విజేతలను మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపల్ రాణి మాల్విక, పీఈటీ రాజిరెడ్డి, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు భూపాల్, పీడీ సౌందర్యతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.ఆర్ఎస్ఎస్ కాయ్ వ్యవస్థాపకుడు



మాస్టర్ నాగేష్, జనరల్ సెక్రటరీ నవీన్, బాబురావు, ప్రసాద్ గౌడ్, సుబ్బు షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు సురేందర్ తదితరులు విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, గురువుల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాలల సహకారంతో సాధించిన ఈ విజయం సిద్దిపేట, దుబ్బాక క్రీడా రంగానికి మరింత ఉత్సాహాన్నిచ్చింది.

రైతులు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపిన

చైర్మెన్ పుంద్ర నారాయణరెడ్డి



జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ కథలాపూర్ మండల కేంద్రంలో మరియు సిరికొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కథలాపూర్ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి,వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ లు ఈరోజు రిబ్బెన కట్ చేసి ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఐకేపి వారిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని దళరులను నమ్మి మోసపోవద్దని రైతులు పండించిన ఆఖరి ధన్యపు గింజ వరకు కోనేందుంకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదాని, ఇప్పుడు సూపర్ ఎల్ ని నో కారణంగా నీటి ఎద్దడి ఏర్పడి వేసవి కాలం తీవ్ర కరువు వాటిల్లే అవకాశం ఉన్నందున వ్యవసాయ అధికారుల సూచనల మేరకు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంతరెడ్డి గారు తెలిపిన విధంగా రైతులు అరుతడి పంటలను వేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలిచలా సత్యనారాయణ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాయితీ నాగరాజు కథలాపూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, భూషణరావుపేట ఫ్యాక్స్ చైర్మన్ గడ్డం స్వామి రెడ్డి, సిరికొండ ఫ్యాక్స్ చైర్మన్ ఎండి మోబిన్, సర్పంచ్ ముధం రవి, ఏఎంసి డైరెక్టర్స్ వాకిటి రాజారెడ్డి రమేష్ నాయకు లతో పాటు పలువురు రైతులు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ కౌన్సిలర్ కనకరాజు పిలుపు

మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 23: ఈ నెల 25న బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేట పట్టణంలో నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని దుబ్బాక మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కనకరాజు పిలుపునిచ్చారు.మాజీ జాతీయ అధ్యక్షుడు,కేంద్ర మంత్రి జేపీ నడ్డా హాజరవుతున్న సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పాఠ్యాంశాలలో రాజ్యాంగాన్ని చేర్చాలి.

-బౌద్ధ దమ్మ ప్రచారకులు డాక్టర్ నాగేళ్లి కుమార్ -

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 23: భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బౌద్ధ దమ్మ ప్రచారకులు డాక్టర్ నాగేళ్లి కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో 77వ భారత రాజ్యాంగ వేడుకలు పురస్కరించుకొని భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని సోమవారం నాడు ప్రారంభించారు. లచ్చపేట లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలవేసి రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత కూడా భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం వల్ల రాజ్యాంగం అంటే ఏమిటో విద్యార్థులకు తెలువని పరిస్థితి దాపురించిందన్నారు. ప్రాథమిక పాఠశాల నుండి భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు బోధించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ విలువైలై న స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని పెంపొందించుకోవలసిన నేటి తరుణంలో కుల వివక్ష,మత ద్వేషం పెంచుతూ రాజ్యాంగం ఆశించిన సోదర భావాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ గ్రామీణ ప్రాంతాలే కాక పట్టణ ప్రాంతాల్లో సైతం కుల వివక్ష కొనసాగడం కుల బహిష్కరణ చేయడం రాజ్యాంగం ప్రకారం నేరం అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అడుగడుగునా పాలకులే ఉ ల్లంగిస్తూ బాబాసాహెబ్ పట్ల విద్వేషాన్ని విరజిమ్ముతున్న మతోన్మాదుల ఆటలు కట్టించాలని భారత రాజ్యాంగం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 77వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని 2027 జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని చేపట్టినట్లు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లచ్చపేట వార్డు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆస రవి, నాయకులు ఇస్తారు గల్ల చంద్రయ్య, బండ నరసింహులు, ఆస. దశరథం ఇస్తారు గల్ల విజయ్, నరసింహులు, చిరంజీవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీలో "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా "నమోదు



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :23-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ మండల్ గ్రామం రువ్వి క్యాంప్ ను చేపట్టడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలందరి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, పేద ప్రజలకు ఆపద వస్తె ఆదుకోవడానికి పెద్దన్నలాగా రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎజీ నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్, స్థానిక సర్పంచ్ సర్దార్ కునాల్, ఉప సర్పంచ్ ఎస్ దిగంబర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కార్యకర్తలు మధ్వల భోజన్న, పెద్దకపు దేవన్న, తోకల రాజు, మధ్వల అర్జున్, జాదవ్ పిరు సింగ్, సర్దోల్ల సంజీవ్, మూడుగుల సత్యనారాయణ, సర్దోల్ల దేవీదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు..

యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి



నవంబర్ 23.ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.ల- రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు. లికోట్యానాయక్ తండా:లి సర్పంచ్ జాటోత్ ఉమారాణి అధ్యక్షతన కోట్యానాయక్ తండాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాసంగి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గడం, చెరువులు, కుంటల్లో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. వరికి బదులుగా పెసర, మినుములు, జొన్న, వేరుశనగ, కూరగాయలు వంటి తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. పంట మార్పిడితో భూసారం పెరగడంతో పాటు తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం రైతు ధరావత్ బద్రి సాగు చేసిన పెసర, మినుము, కంది పంటలను సందర్శించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ భరత్, విద్యుత్ శాఖ ఏఈ, పశువైద్యాధికారి సురేష్, ఏఈఓ పూజిత, రైతులు పాల్గొన్నారు.

దూలపల్లి పారిశ్రామిక వాడలోని కంపెనీలకు న్యాయం చేస్తాం

--- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



మహాను న్యూస్ నవంబర్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం.... జీడిమెట్ల పాక్స్ సాగర్ ఎఫ్ టి యల్ పరిధిలోకి దూలపల్లి పారిశ్రామిక వాడలోని సుమారు 80 కంపెనీలను హైడ్రాధికారులు గుర్తించి వాటిని తొలగించాలని కంపెనీల యజమాన్యాలకు సూచించిన నేపథ్యంలో ఈరోజు పారిశ్రామిక వాడ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి తమ సమస్యలను వివరించారు.... ఎఫ్ టి ఎల్ పరిధిని తిరిగి పరిశీలించి కుదించాలని కంపెనీలపై తొలగింపు చర్యలు చేపట్టకుండా న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కంపెనీలో సుమారు రెండు వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని తొలగింపు చర్యలు చేపడితే వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై స్పందించిన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాదుతో మాట్లాడి కంపెనీల యజమాన్యాలకు కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్మికుల ఉపాధికి ఇబ్బందులు కలవకుండా సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని కృషి చేస్తానని తెలిపారు.

పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రింగ్ బస్తి భక్తివాసులు.

మహాను న్యూస్ నవంబర్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. జగదీర్ గుట్ట:... ఈరోజు జగదిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తిలోని సాయిబాబా భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి మాజీ కార్పొరేటర్లతోపాటు పాపయ్య గౌడ్ యువ నాయకులు కొలుకుల జైహింద్, యాదగిరి లక్ష్మణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వుషు ఛాంపియన్‌షిప్‌లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారుల సత్తా

-- ఉష్యూ స్టేట్ కమిటీ ఈసి మెంబర్, గ్రాండ్ మాస్టర్ ఎన్. పోచయ్య అభినందనలు.



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ నవంబర్ 23 ఆదిలాబాద్ జిల్లాలో నవంబర్ 20 నుంచి 22 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఔఖూఽఖ ఛాంపియన్‌షిప్ పోటీలలో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని ఉష్యూ స్టేట్ కమిటీ ఈసి మెంబర్, గ్రాండ్ మాస్టర్ ఎన్. పోచయ్య అన్నారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి మొత్తం 383 మంది క్రీడాకారులు పాల్గొనగా, సంగారెడ్డి జిల్లా నుంచి కేవలం 13 మంది క్రీడాకారులు మాత్రమే పాల్గొని 4 గోల్డ్, 2 సిల్వర్, 2 బ్రాంజ్ మెడల్స్‌తో మొత్తం 8 పతకాలు సాధించడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. తక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నప్పటికీ, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఇంతటి విజయాన్ని సాధించడం మన జిల్లా క్రీడాకారుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులకు, వారికి శిక్షణ మరింత మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని అన్నారు. "మన క్రీడాకారుల ప్రతిభకు సరైన ప్రోత్సాహం, నిరంతర శిక్షణ అందిస్తే మరిన్ని విజయాలు సాధించగలరు. సంగారెడ్డి జిల్లా క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడమే మా లక్ష్యం" అని ఉష్యూ స్టేట్ కమిటీ ఈసి మెంబర్, గ్రాండ్ మాస్టర్ ఎన్. పోచయ్య పేర్కొన్నారు.

బిస్లరీ వాటర్ సురక్షితం కాదు ???

బిస్లరీ వాటర్ శాంపిల్లో క్యాన్సర్ కారక పదార్థాలు: ఫస్పై **నవంబర్ 23. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767.** బిస్లరీ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ శాంపిల్ను టెస్టు చేయగా సేఫ్ కాదని తేలిందని ఖీూూా× ప్రకటించింది. దీంతో ఆ కంపెనీపై చట్టపరమైన చర్యలు ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది. వాటర్ టెస్టు చేయగా నీటిలో నిర్ణీత ప్రమాణాల కంటే ఎక్కువగా బ్రోమేట్ ఉన్నట్లు తేలింది. అలాగే పాలీన్యూక్లియర్ ఆరోమాటిక్ హైడ్రో కార్బన్స్ (్రూాఽం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. అవి క్యాన్సర్ కారకాలని, కిడ్నీలకూ డేంజర్ అని వైద్యులు చెబుతున్నారు. బిస్లరీ ప్యాకేజ్డ్ వాటర్ లో పరిమితికి మించి బ్రోమైట్ ఉన్నట్లు వెల్లడి. బిస్లరీ కంపెన అప్పీల్ చేయడంతో ఫుడ్ ల్యాబ్ లో మరోసారి పరీక్షలు. ల్యాబ్ పరీక్షల్లో నీటిలో పాలీన్యూక్లియర్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్ గుర్తింపు. లిబిస్లరీ వాటర్ విషయంలో ఆహార భద్రతా చట్టాల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధరణ. ?? దీఅంశ్రీవతీఱ: బ్రోమేట్,్రూాఽం ప్రమాదకరమా? బిస్లరీ నీటి నమూనాల్లో పరిమితికి మించి బ్రోమేట్ ఉందని ఖీూూా× గుర్తించింది. నీటి శుద్ధి ప్రక్రియలో ఓజోన్ వాయువును వాడతారు. ఇది నీటిలోని బ్రోమైడ్ అయాన్లతో చర్య జరిపినప్పుడు బ్రోమేట్ ఏర్పడుతుంది. లీటరు 10 మైక్రో గ్రాములకు మించి బ్రోమేట్ ఉండకూడదు. ఫ్యాక్టరీ వ్యర్థాలు, మురుగు, పైపుల పూత ద్వారా్రూాఽం నీటిలో కలుస్తాయి. లీటరు నీటిలో 0.0001 మిల్లీగ్రాములకు మించి్రూాఽం ఉండకూడదు. ఇవి క్యాన్సర్ కారకాలు.

మహాన్ న్యూస్

పెద్దలు గౌరవ మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ అన్న గారిని వారి స్వగృహంలో కలవడం జరిగింది

ఈరోజు పెద్దలు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ గౌర అధ్యక్షుడు మరియు మా పద్మశాలి మార్గదర్శకులు, కర్నాటి మనోహర్ అన్నగారిని వారి యొక్క స్వగృహం కర్నాటి కళా కాంప్లెక్స్ మహేశ్వరంలో కలవడం జరిగింది చౌదరిగుడా పద్మశాలి సంఘం తరపున అన్నగారికి ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది అనంతరం అన్నగారికి మరియు అన్నగారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ గారికి ఇద్దరికీ శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. విషయం ఏమీ అనగా మా చౌదరి కూడా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వనభోజనాలు జరుపుకునే ఆనవాయితీ జరుగుతుంది ఈసారి అన్న గారి ఆధ్వర్యంలో మా చౌదరి కూడా పద్మశాలి సంఘం తరపున అన్నగారిని కలిసి ఆ రోజు అనగా వనభోజనానికి అన్నగారు సుమారు 600 మంది పద్మశాలి కులస్తులకు పద్మశాలి జాతికి నేత జాతికి చేనేత జాతికి అన్నగారు చికెన్ తో పాటు మంచి రుచికరమైన భోజనాలు వండించి వారి హస్తములచే మరియు వారి కుమారుడు కర్నాటి చంద్రకాంత్ వీరు ఇద్దరి ఆధ్వర్యంలో మా చౌదరిగుడా పద్మశాలి సంఘాన్ని గౌరవించి అన్నగారు పెద్ద మనసుతో 600 మంది పద్మశాలి కులస్తులకు భోజనానికి ఒప్పుకోవడం జరిగింది మరియు అన్నగారు ప్రతి సంవత్సరం ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు దసరా మేళా కార్యక్రమానికి అన్నగారు గత నాలుగు సంవత్సరముల నుండి వారి ఆధ్వర్యంలో సుమారు 5000 నుండి 6000 మంది పద్మశాలి కులస్తులకు నేత కులస్తులకు చేనేత కులస్తులకు వారు చేయూతనిస్తూ వారి పెద్ద మనసుతో దసరా మేళా కార్యక్రమం జింకల పార్కు నందు జరుగు కార్యక్రమానికి అన్నగారు వారి కుటుంబ సభ్యులతో సహా ఒక్కరోజు మొదలు వచ్చి రాత్రి అక్కడనే బస చేసి వారి వంటల మనిషి వెంకటేష్ కురుమ వారితోపాటు వంటలు వండే ఎనిమిది మంది తో సహా అన్నగారు ఆరోజు రాత్రి అక్కడనే బస చేసి కుల సంఘాలకు కులానికి ఎంతో కృషి చేస్తున్న అన్నగారు ఈసారి మేమందరం కూడా అన్నగారిని కలవడం జరిగింది చౌదరి కూడా పద్మశాలి సంఘం తరపున సంఘం అధ్యక్షుడు నేను అనగా, గడ్డం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసాద్, శ్రీకాంత్, బోస్, లక్ష్మీ నరసయ్య, దాసరి నారాయణ, ఉప్పరపల్లి నారాయణ, మేమందరము అన్నగారి ఇంటికి రావడం జరిగింది అన్నగారు సానుకూలంగా స్పందిస్తూ మా అందరికీ ఎంతో ఆప్యాయతతో ఎంతో మర్యాదతో వారి ఇంటిలో తేనేటి విందు గడపడం జరిగింది మరియు అన్నగారు వారి యొక్క ఏకైక కుమారుడు యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్



వీరిద్దరని వారి స్వగృహం మహేశ్వరంలో కర్నాటి కళా కాంప్లెక్స్ లో కలవడం మా అదృష్టంగా భావిస్తున్నాము ఈ వనభోజ కార్యక్రమం , తేదీని ఇక్కడ చూపించబడుతుంది తేదీ, 25,12,2026, డిసెంబర్ రోజున ఉదయం, 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ యొక్క కార్యక్రమం ఉంటుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను కాబట్టి ఆరోజు క్రిస్టియన్ పండగ సందర్భంగా అందరికి సెలవులు ఉండును కాబట్టి ఆ రోజును మా చౌదరి కూడా పద్మశాలి సంఘం వారు ఎంపిక చేయడం జరిగింది. ఇట్లు చౌదరి గూడెం పద్మశాలి సంఘం పోచారం మున్సిపాలిటీ ఘట్కేసర్ మండలం మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం

సీఎం శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



మహాను న్యూస్ నవంబర్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
గాజులరామారం:--- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం సందర్భంగా ఈరోజు గాజులరామారం ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేగల సతీష్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవితా బీమా, భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు, ఆర్థిక భద్రత కల్పించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామార0 ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

,2026, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేనేత వర్గాల చైతన్య వేదిక సమావేశం

షోయబుల్లాఖాన్ సమావేశ మందిరంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కర్నాటి

ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ సమావేశ మందిరంలో చేనేత వర్గాల చైతన్య వేదిక సమావేశం చిక్కా దేవదాస్ గారి అధ్యక్షతన జరిగినది ఈ యొక్క సమావేశంలో ముఖ్య అతిథులు మాజీ ఐఏఎస్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్ పర్సన్ పెద్దలు టీ చిరంజీవి గారు వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది వీరితో పాటు మాజీ శాసనసభ్యులు పద్మశాలి ముద్దుబిడ్డ సీనియర్ బిజెపి నాయకులు వన్నాల శ్రీరాములు గారు మరియు మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు గారు తెలంగాణ ఉద్యమ నాయకులు సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి గారు ఎర్ర మాద వెంకన్న నేత ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు బాసబత్తిని రాజేశం వనం శాంతి కుమార్ కర్నాటి వెంకటేశం మాజీ జెడ్పిటిసి కర్నాటి ధనుంజయ బిజెపి రాష్ట్ర నాయకులు రాపోలు వీర మోహన్ బోసం ఉరిమిలక్క సీనియర్ మహిళా నాయకురాలు లింగేష్ యాదవ్ వీరందరూ పాల్గొన్న రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతి ఒక్కరూ నేత కార్మికుల కోసం చేనేత కార్మికుల కోసం వారు పడుతున్న బాధలు వర్ణన తీతం వారికి రావలసిన రాయితీలు మరియు వారికి రావలసిన పింఛన్లు వారికి రావలసిన మొండి బకాయిలు వెంటనే విడుదల చేసి సమయానికి అందించాలని పస్తులు ఉంటూ మా నేత కార్మికులు మా చేనేత కార్మికులు వారి బాధలు అక్కడి వచ్చిన ప్రతి నాయకుడు మాట్లాడడం జరిగింది ఇప్పటికైనా మన కుల పెద్దలు రాష్ట్ర నాయకులు ఒకే ఒక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఒకే ఒక్క ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు మీరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని ముక్తకంఠంతో రౌండ్ టేబుల్ సమావేశంలో కోరడం జరిగింద అక్కడికి వచ్చిన ప్రతి వ్యక్తి ముక్తకంఠంతో చేనేత కార్మికుల గురించి నేత కార్మికుల గురించి అందరిదీ ఒకటే మాట అందరిదీ ఒకటే బాట ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పద్మశాలీలను నేత కార్మికులను చేనేత కార్మికులను చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వం పై విరుచుకుపడినారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా హక్కులు మాకు కల్పించాలని మాకు రావలసిన రాయితీలు అలాగే నేత కార్మికులకు చేనేత కార్మికులకు రావలసిన మొండి బకాయిలు వెంటనే విడుదల చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ముక్తకంఠంతో కోరడం జరిగింది మరియు ఆ యొక్క రౌండ్ టేబుల్ సమావేశంలో కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. ఆ తీర్మానాలను మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు విడుదల చేయడం జరిగింది అక్కడికి విచ్చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది ఈ తీర్మానాలను ప్రవేశపెట్టిన పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు గారు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు గారు వీరి ముగ్గురి ఆధ్వర్యంలో మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. మరి ఈ మూడు తీర్మానాలు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మెమోరండం ద్వారా అందజేయడం జరుగుతుంది అని చిరంజీవి గారు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం జరిగింది కర్నాటి మనోహర్ మహేశ్వరం



ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి



(మహాన్ న్యూస తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 23. 11. 26.
నిర్మల్ జిల్లాలోని తానూర్ మండలంలో 1921వ సంవత్సరంలో తొలి ఏకాదశి రోజున తానూరులో వెలిగించిన అఖండ జ్యోతి, ఇప్పటివరకు 105 సంవత్సరాలు గా ఆరిపోకుండా వెలుగుతూనే ఉంది. కార్తీక పౌర్ణమి కావడంతో 4 నెలలుగా కాకడ హారతితో, భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ జ్యోతిని కాపాడుకుంటూ వస్తున్నారు.
తరతరాలుగా తానూరు గ్రామ ప్రజలు ఈ జ్యోతినే గ్రామానికి రక్షణగా, ఐక్యతకు చిహ్నం గా భావిస్తున్నారు. అందుకే ఈ సంవత్సరం జాతర 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంకా ఘనంగా జరుగుతుంది.

బాసర గోదావరి నదిలో మంగళవారం దీపోత్సవం...





(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ:23-11-2026.
నిర్మల్ జిల్లా బాసర మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మి క కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, సంజీవ్ పూజారి, అంజనాదేవి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు అమ్మవారి పల్లకీ సేవతో గోదావరి నది తీరానికి ఊరేగింపుగా వెళ్లి, అక్కడ విశేష రుద్రాభిషేక అర్చన, శివాలయం ప్రాంగణంలో జ్వాలాతోరణం, కార్తీక దీపోత్సవం నిర్వహిస్తామన్నారు.

ఓం బిర్లా గారి జన్మదిన సందర్భంగా అభినందనలు

శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఓం బిర్లా గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 23 నవంబర్ 1962 రోజున భారతదేశ రాజకీయ నాయకుడు అతను భారతదేశానికి 17వ లోక్సభ స్పీకర్గా పనిచేశాడు అంతకుముందు అతను రాజస్థాన్ రాష్ట్ర శాసనసభకు శాసనసభ్యుడిగా కోటా దక్షిణ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు 19 జూన్ 2019 రోజున అతను 17వ లోక్సభకు స్పీకర్గా పదవి బాధ్యతలు చేపట్టినడు అతను భారతీయ జనతా పార్టీ సభ్యుడు 2024 భారత సార్వత్రిక ఎన్నికలలో అతను తిరిగి రాజస్థాన్లోని కోట పార్లమెంటు నియోజకవర్గం నుండి లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు తిరిగి ప్రస్తుతం 18వ లోక్సభలో స్పీకర్గా 26 నుండి ఎన్నికయ్యాడు 17వ లోక్సభ స్పీకర్ అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం 19 జూన్ 2019 నుండి ప్రస్తుత పదవిలో అధికార కాలం 16 మే 2014 రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ సభ్యుడు పదవీకాలం 8 డిసెంబర్ 2003 నుండి 16 మే 2014 వరకు వ్యక్తిగత వివరాలు జననము 23 నవంబర్ 1962 రోజున ప్రస్తుత వయస్సు 63 సంవత్సరములు జన్మస్థలం కోట రాజస్థాన్ భారతదేశం రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి అమితా బిర్లా సంతానం ఇద్దరు నివాసం అక్బర్ రోడ్ న్యూఢిల్లీ అధికార నివాసం కోట రాజస్థాన్ ప్రైవేట్ భారతదేశం పూర్వ విద్యార్థి ప్రభుత్వ కామర్స్ కళాశాల కోట మహర్షి దయానంద సరస్వతి విశ్వవిద్యాలయం మృతి రాజకీయ నాయకుడు పరోపకారి మతం హిందూ మతం మూలం సభ్యుని సమాచారం జీవిత ప్రారంభం హోం బిర్లా 23 నవంబర్ 1962 రోజున శ్రీకృష్ణ బిర్లా శకుంతల దేవి దంపతులకు జన్మించినాడు అతను కోటాలోని ప్రభుత్వ కామర్స్ కళాశాల నుండి మాస్టర్స్ డిగ్రీని పొందినాడు తరువాత అజ్మీర్ లోని మహర్షి దయానంద సరస్వతి విశ్వవిద్యాలయం నుండి కామర్స్ డిగ్రీని పొందినాడు రామ మందిరం నిర్మాణ ఉద్యమంలో పాల్గొనందుకుగాను బిర్లా ఉత్తర ప్రదేశ్ లో జైలు శిక్ష అనుభవించినాడు శాసనసభ్యునిగా అతను 2003లో మొట్టమొదటిసారి రాజస్థాన్లోని కోట దక్షిణ నియోజకవర్గము నుండి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు అతను భారత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాంతి ధరివాళ్లను , 10,101 ఓట్ల మెజార్టీతో ఓడించినాడు 2008లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అతను, 24,300 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి రామకృష్ణ వీరమాచేతులు ఓడిపోయాడు పార్లమెంటు సభ్యునిగా ఐ ఎంపిక కాక ముందు అతను 2013లో మూడవసారి అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి పంకజ్ మెహరాను, 5,000, ఓట్ల తేడాతో ఓడించినాడు అతని 2003 నుండి 2008 వరకు పదవీకాలంలో రాజస్థాన్ ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రెటరీగా వ్యవహరించినాడు పార్లమెంట్ సభ్యునిగా అతను 16వ మరియు 17వ లోక్సభలకు సభ్యులుగా కోటా రాజస్థాన్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపిక అయ్యాడు అతను 16వ లోక్సభలో సామాజిక న్యాయం సాధికారత కొరకు ఎనర్జీ కన్సల్టేటివ్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా వ్యవహరించినాడు 17వ లోక్సభ సభలో స్పీకర్గా ఎన్నికయ్యారు సామాజిక సేవలు ఒక క్రియాశీల పార్లమెంటు సభ్యులుగా కోటా రాజస్థాన్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినాడు అందులో



పరిధాన్ అనే కార్యక్రమం 2012లో ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో భాగంగా అతను బట్టలు పుస్తకాలను సమాజంలో బలహీన వర్గాల ప్రజలకు అందజేయడం రక్తదాన శిబిరాలను నిర్వహించడం అతను పేద ప్రజలకు ఉచితంగా భోజనం మందులు సరఫరా కార్యక్రమం కూడా చేపట్టినాడు నిర్వహించిన పదవులు జిల్లా అధ్యక్షుడు భారతీయ జనతా యువమోర్చా కోట నియోజకవర్గం 1987 నుండి 1991 వరకు రాష్ట్ర అధ్యక్షుడు భారతీయ మోర్చా రాజస్థాన్ 1991 నుండి 1997 వరకు జాతీయ ఉపాధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ ఇవ్వమోర్చ 1997 నుండి 2003 వరకు వైస్ చైర్మన్ జాతీయ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ రాజస్థాన్ రాష్ట్ర వినియోగదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ జైపూర్ 1992 నుండి జూన్ 1995 వరకు 17వ లోక్సభ స్పీకర్ 19 జూన్ 2019 నుండి 24 జూన్ 2024 వరకు 18వ లోక్సభ స్పీకర్గా తిరిగి అనక 2024 భారత సార్వత్రిక ఎన్నికల తరువాత 18 లోక్ సభ ఏర్పడింది లోక్సభ స్పీకర్గా జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్ డి ఏ అభ్యర్థి కోటా పార్లమెంటు సభ్యుడు ఓం బిర్లా 26 జూన్ 2024 రోజున బుధవారం తిరిగి ఎన్నికయ్యాడు అతని ఎన్నికకు సంబంధించిన తీర్మానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ బలపరిచినాడు వాయిస్ కోట్ల ద్వారా ఆమోదించబడింది కాంగ్రెస్ ఎంపీ కోడికొన్నిల్ సురేష్ను తమ అభ్యర్థిగా ముందుకు తెచ్చిన ప్రతిపక్షాలు ఓట్ల కోసం ఒత్తిడి చేయకూడదని నిర్ణయించుకున్న తర్వాత ప్రో...

తన కూతురికి జరిగిన ఒక అత్యంత విషాదకరమైన సంఘటన కారణంగా,



నవంబర్ 23. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. జీవితాంతం చెప్పులు లేకుండా నడవాలని నిర్ణయించుకున్న దక్షిణాది నటుడు ఇతనే. ఇతని పేరు విజయ్ ఆంటోనీ. ఇతనికి కోట్ల రూపాయల ఆస్తి ఉంది. అమెరికా, చైనా, జపాన్ వంటి వివిధ దేశాల నుండి తన కూతురి కోసం లక్షల రూపాయల విలువైన చెప్పులను తెప్పించాడు. ఆ చెప్పుల ఖరీదు లక్షల్లో ఉన్నా, బాధాకరమైన విషయం ఏమిటంటే అతని కూతురు వాటిని కనీసం చూడను కూడా లేదు. ఒక దుర్ఘటనలో ఆమె ఈ లోకానికి వీడ్కోలు పలికింది. అందుకే, విజయ్ తన జీవితాంతం చెప్పులు లేకుండానే నడవాలని నిర్ణయించుకున్నాడు. ఇప్పుడు ఆయన ఎక్కడికి వెళ్లినా బూట్లు లేదా చెప్పులు లేకుండానే కనిపిస్తారు. జీవితాంతం తన కూతురిని మర్చిపోలేక, ఆమెకు ఈ విధంగా నివాళి అర్పించడం ఒక తండ్రికి తన కూతురిపై ఉన్న భావోద్వేగాలను, ప్రేమను తెలియజేస్తుంది. మనం మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తిని ఈ ప్రపంచంలోని ఏ సంపదా తిరిగి తీసుకురాలేదు.

మహాన్ న్యూస్

మేరా బిన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

